క్లుప్తంగా

పనులు వేగవంతం చేయండి

మంచిర్యాలఅగ్రికల్చర్/మంచిర్యాలటౌన్: ఈ నెల 14వ తేదీన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహం ఏర్పాటు చేసే దిశగా అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ కుమార్‌దీపక్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఐబీ చౌరస్తాలో కొనసాగుతున్న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ విగ్రహ ఏర్పాటు పనులను గురువారం మున్సిపల్ కార్పొరేషన్ డీఈ మధుకర్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ బడుగు, బలహీన వర్గాల ఆశాజ్యోతి, భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ దేశానికి అందించిన సేవలు మరువలేనివన్నారు. ఈ నెల 14న డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ జయంతిని పురస్కరించుకొని జిల్లాలో వేడుకలను ఘనంగా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ లోగా విగ్రహ ఏర్పాటు కోసం చర్యలు తీసుకోవాలని, పనులను వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన



నర్సరీని పరిశీలిస్తున్న డీపీవో వెంకటేశ్వరరావు

భీమిని: మండలంలోని బిట్టూరుపల్లి, భీమిని గ్రామపంచాయతీల్లో మొబైల్ యాప్ ఇన్‌స్పెక్షన్‌లో భాగంగా గురువారం జిల్లా పంచాయతీ అధికారి వెంకటేశ్వరరావు పర్యటించారు. నర్సరీని పరిశీలించి మొక్కలను వందశాతం కాపాడుకోవాలని, ప్రతీరోజు మొక్కలకు నీటిని అందించాలన్నారు. గ్రామాల్లో రోడ్లవెంట ప్లాస్టిక్ కవర్లు, ఇతర వ్యర్థాలు లేకుండా చూసుకోవాలని, తడి, పొడిచెత్త వేర్వేరుగా సేకరించాలని పంచాయతీ కార్యదర్శికి సూచించారు. గ్రామ పంచాయతీ రికార్డులు పరిశీలించారు. కార్యక్రమంలో ఎంపీవో వేదాల శ్రీనివాస్, పంచాయతీ కార్యదర్శులు సత్యనారాయణ, రాజు, గ్రామ పంచాయతీ సిబ్బంది ఉన్నారు.

దరఖాస్తుల ఆహ్వానం

దండేపల్లి/జన్నారం: టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో ఈ నెల 24న నిర్వహించే పీపుల్స్ ప్రోగ్రెసీవ్ ట్రస్టు ప్రతిభ పరీక్షకు ఈ నెల 18లోగా ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేసుకోవాలని టీఎస్ యూటీఎఫ్ జిల్లా కార్యదర్శులు చంద్రమౌళి, నర్సయ్య, దండేపల్లి మండల అధ్యక్ష, కార్యదర్శులు తులసీపతీ, దేవయ్య, జన్నారం మండల అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు జిల్లపెల్లి బాపు, శాత్పడి నర్సయ్య తెలిపారు. వచ్చే విద్యాసంవత్సరంలో 5, 6, 7 తరగతుల్లో ప్రవేశం కోసం ఈ పరీక్ష నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 5నుంచి డిగ్రీ వరకు పేద విద్యార్థులకు హైదరాబాద్‌లోని ప్రగతి నగర్‌లో గత కొన్నేళ్లుగా ఉచితంగా విద్యాబోధన చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తిగల విద్యార్థులు గడువులోగా దరఖాస్తు చేసుకొని, పరీక్షకు హాజరవ్వాలన్నారు. ఇతర వివరాలకు టీఎస్‌యూటీఎఫ్ జిల్లా అధ్యక్షుడు గుండారపు చక్రపాణి 97046 34005, జిల్లా ప్రధానకార్యదర్శి గుర్రాల రాజావేణు 94913 45407 నంబర్‌లో సంప్రదించాలన్నారు.

మేదరిపేటలో డీటీసీపీవో పర్యటన

దండేపల్లి: మండలంలోని మేదరిపేటలో జిల్లా పట్టణ ప్రణాళిక అధికారి సంపత్‌కుమార్ గురువారం పర్యటించారు. పంటపొలాల్లో ఏర్పాటు చేసే వెంచర్లను ఎవరూ కొనుగోలు చేయొద్దని సూచించారు. అలాంటి వాటికి అమ్మకాలు, కొనుగోలు సమయాల్లో ఇబ్బందులు తలెత్తుతాయన్నారు. అనుమతులు లేకుండా వెంచర్లు ఏర్పాటు చేయొద్దని తెలిపారు.

నేడు తాగునీటి సరఫరాలో అంతరాయం

మంచిర్యాలటౌన్: మంచిర్యాల నగరపాలక సంస్థకు సరఫరా చేసే జాలా గుట్ట పంపుహౌస్‌లో పైపులైన్ పగిలిపోవడం వల్ల మరమ్మతు చేయనున్నట్లు, దీనివల్ల ఈ నెల 11వ తేదీన మంచిర్యాల పట్టణానికి మంచినీటి సరఫరాలో అంతరాయం కలుగుతుందని కమిషనర్ శివాజి ఒక ప్రకటనలో తెలిపారు. మంచిర్యాల పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

ఘనంగా వార్షికోత్సవం

మంచిర్యాలఅర్బన్: స్థానిక గౌతమినగర (రాళ్లపేట్ రోడ్‌నంబర్-1) శివపంచాయతన సహిత అభయాంజనేయ సరస్వతీ సుబ్రహ్మణ్య స్వామి దేవాలయం ప్రథమ వార్షికోత్సవం గురువారం ఘనంగా నిర్వహించారు. ఆలయ ప్రధాన అర్చకుడు శంశాక్ శర్మ, పార్థివ్ శర్మ, సంతోష్‌శర్మ, సుమంత్ శర్మ, రమణ శర్మ వేద మంత్రోచ్చరణలతో గణపతిపూజ, పుణ్యావాచవము, రక్షాబంధనం, పంచగ్రవ్యప్రాశన, నవగ్రహ అభిషేక పూజలు జరిపారు. భక్తులు అధికసంఖ్యలో తరలివచ్చారు. డీసీపీ భాస్కర్‌తో పాటు పలువురు హాజరయ్యారు. అనంతరం అన్నదానం చేపట్టారు.

వైభవోపేతంగా ఆలయ వార్షికోత్సవం

దండేపల్లి: మండలంలోని మేదరిపేట శ్రీ లక్ష్మీనారాయణస్వామి, శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి ఆలయాల వార్షికోత్సవాన్ని గురువారం వైభవంగా నిర్వహించారు. గణపతి పూజ, హోమం, శ్రీలక్ష్మీనారాయణస్వామి కల్యాణాన్ని కమనీయంగా నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకురాలు లింగాల శ్రీమతి, సమీప గ్రామాల భక్తులు పాల్గొన్నారు. భక్తులకు అన్నదానం చేశారు.

గ్యాస్ ధరల పెంపుపై ఆందోళన



నస్పూర్: జాతీయ రహదారిపై రాస్తారోకో



పాతమంచిర్యాల: నిరసన తెలుపుతున్న నాయకులు

- ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో, నిరసనలు
- పెంచిన ధర తగ్గించాలని డిమాండ్

పాతమంచిర్యాల: పెంచిన గ్యాస్ సిలిండర్ ధరను తగ్గించాలని సీపీఎం జిల్లా కమిటీ నాయకులు దుంపల రంజిత్, దాసరి రాజేశ్వరి డిమాండ్ చేశారు. గ్యాస్ ధర పెంపును నిరసిస్తూ జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. గ్యాస్ సిలిండర్ ధరను పెంచి సామాన్యులు, చిరువ్యాపారులపై ప్రభుత్వం భారం మోపిందన్నారు. ధనవంతులకు రద్దు చేసిన బ్యాంకు రుణాలను తిరిగి ఖజానా నింపడానికే, గ్యాస్ ధరలను పెంచారని విమర్శించారు. కార్పొరేట్‌లు, పెట్టుబడి దారులకు రూ.లక్షల కోట్ల బ్యాంకు రుణాలను మొండి బకాయిల పేరుతో రద్దు చేసి, పేదలపై ఆర్థిక భారాన్ని మోపడం సరికాదన్నారు. కార్యక్రమంలో సీపీఎం పట్టణ కమిటీ నాయకులు పాల్గొన్నారు.

పెంచిన గ్యాస్ ధరలు తగ్గించాలి

తాండూర్: పెంచిన వంటగ్యాస్ ధరలను కేంద్ర ప్రభుత్వం వెంటనే తగ్గించాలని సీపీఎం తాండూర్ మండల కార్యదర్శి దాగం రాజారాం డిమాండ్ చేశారు. తాండూర్ ఎస్సీ కాలనీలో గురువారం సీపీఎం ఆధ్వర్యంలో గ్యాస్‌ధర పెంపునకు వ్యతిరేకంగా వంట చెరుకుతో వంట చేసి నిరసన తెలిపారు. పెంచిన ధరలను తగ్గించే వరకు పోరాటాలు సాగిస్తామని తెలిపారు. కార్యక్రమంలో సీపీఎం నాయకులు దశరథం, రాజేశం, పుష్ప, లక్ష్మి, సంఘవి, లక్ష్మీబాయి, తిరుపతమ్మ, చిన్నక్క, సుమ తదితరులు పాల్గొన్నారు.

'ధరల పెంపు సరికాదు'

నస్పూర్: కేంద్ర ప్రభుత్వం వంటగ్యాస్ సిలిండర్ ధరల పెంపు నిర్ణయం సరైనది కాదని సీపీఐ మండల కార్యదర్శి జోగుల మల్లయ్య అన్నారు. ధరల పెంపు నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ సీపీఐ ఆధ్వర్యంలో పట్టణ పరిధిలోని తెలంగాణ తల్లి విగ్రహం చౌరస్తా వద్ద జాతీయ రహదారిపై ఖాళీ సిలిండర్లతో రాస్తారోకో నిర్వహించారు. కార్యక్రమంలో జిల్లా కార్యవర్గ సభ్యుడు మేకల దాసు, మండల సహాయ కార్యదర్శి లింగం రవి, నాయకులు దొడ్డిపట్ల రవీందర్, తంగళ్లపల్లి సురేష్, నర్సింగరావు, మహేశ్, లచ్చిరెడ్డి, శంకరయ్య, లింగయ్య, మొగురం రాకేశ్, రవి, తదితరులు పాల్గొన్నారు.

బీజేపీ ఆధ్వర్యంలో 'గావ్‌చలో.. బస్తీ చలో'



మంచిర్యాలటౌన్: డంపింగ్ యార్డు వద్ద నిరసన

రామకృష్ణాపూర్/బెల్లంపల్లి/చెన్నూర్‌రూరల్/మందమర్రిరూరల్/మంచిర్యాలరూరల్(హాజీపూర్): బీజేపీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు జిల్లా అధ్యక్షుడు నగునూరి వెంకటేశ్వర్‌గౌడ్ ఆదేశాలతో 'గావ్‌చలో.. బస్తీ చలో' కార్యక్రమంలో భాగంగా గురువారం జిల్లా వ్యాప్తంగా పలు మండలాల్లో పర్యటించి బీజేపీ నాయకులు, కార్యకర్తలు స్వచ్ఛ భారత్ నిర్వహించారు. ఆలయాల్లో పూజలు చేశారు. పలు గ్రామాల్లో పర్యటించి సమస్యలను లేవనెత్తారు. బీజేపీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల్లో భాగంగా 10, 11, 12 తేదీల్లో మూడు రోజుల పాటు గ్రామాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించాలని, కేంద్ర ప్రభుత్వ పథకాల అమలుపై ప్రతీ ఇంటికి వెళ్లి తెలియజేయాలని రాష్ట్ర పార్టీ సూచించినట్లు తెలిపారు. మందమర్రి మండలం పొన్నారంలో రేషన్‌షాపు వద్ద ప్రధాని నరేంద్రమోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేశారు. బెల్లంపల్లిలో హనుమాన్ దీక్షాపరులకు పండ్లు పంపిణీ చేశారు. చెన్నూర్ మండలం కిష్టంపేటలో బస్‌షెల్టర్ లేక ప్రజలు ఇబ్బందులు పడుతుండగా బీజేపీ మండల అధ్యక్షుడు బుర్ర రాజశేఖర్ బస్ షెల్టర్‌ను ఏర్పాటు చేశారు. ఆయా కార్యక్రమాల్లో బెల్లంపల్లిలో బీజేపీ జిల్లా అధికార ప్రతినిధి చిలుముల కృష్ణదేవరాయలు, బెల్లంపల్లి పట్టణ బీజేపీ అధ్యక్షురాలు దార కళ్యాణి, హాజీపూర్ మండలం నర్సింగాపూర్‌లో బీజేపీ జిల్లా ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తి, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అశ్విన్‌రెడ్డి, ఇన్‌చార్జి మడిపల్లి సత్యనారాయణ, రామకృష్ణాపూర్‌లో పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి దుర్గం అశోక్, పురుషోత్తం, దీక్షితులు, ధన్‌సింగ్, మందమర్రి బీజేపీ మండల అధ్యక్షుడు జనార్దన్, చెన్నూర్‌లో బీజేపీ సీనియర్ నాయకులు మల్లారెడ్డి, రమేష్, రాజారం, భూమాగౌడ్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

మంచిర్యాలటౌన్/శ్రీరాంపూర్: పట్టణంలోని అండాళమ్మ కాలనీలో బీజేపీ పట్టణ అధ్యక్షుడు అమిరిశెట్టి రాజ్‌కుమార్ ఆధ్వర్యంలో గురువారం బస్తీ చలో కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బీజేపీ జిల్లా మాజీ అధ్యక్షుడు రఘునాథ్ వెరబెల్లి మాట్లాడుతూ.. ఎన్నికల్లో గెలిచిన వెంటనే మంచిర్యాల పట్టణానికి చెందిన డంపింగ్ యార్డును తరలిస్తామని స్థానిక ఎమ్మెల్యే హామీ ఇచ్చి 15నెలలు అవుతున్నా ఎందుకు స్పందించడం లేదని ప్రశ్నించారు. వెంటనే డంపింగ్ యార్డును తరలించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ గాజుల ముఖేశ్ గౌడ్, మాధవరపు వెంకట రమణరావు, పచ్చ వెంకటేశ్వర్లు, స్వప్నరాణి పాల్గొన్నారు. అనంతరం శ్రీరాంపూర్ కృష్ణా కాలనీలో పర్యటించి కాలనీవాసుల సమస్యలను తెలుసుకున్నారు. జీఎం కార్యాలయంలో జీఎం శ్రీనివాస్‌ను కలిసి సమస్యలు పరిష్కరించాలని వినతిపత్రం సమర్పించారు. కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు ఆకుల అశోక్ వర్ధన్, పట్టణ అధ్యక్షుడు సత్రం రమేష్, నాయకులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పథకాలు సద్వినియోగం చేసుకోవాలి



సహపంక్తి భోజనం చేస్తున్న అధికారులు



జన్నారంలో...

తాండూర్: ప్రభుత్వ పథకాలను ఆదివాసీ గిరిజనులు సద్వినియోగం చేసుకోవాలని బెల్లంపల్లి ఏసీపీ ఏ.రవికుమార్ అన్నారు. మండలంలోని కర్లఘటం గ్రామంలో గురువారం పేదలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై బియ్యం పంపిణీ చేసి ఏసీపీ మాట్లాడారు. నిరుపేదల కోసం ప్రభుత్వం సన్న బియ్యం కార్యక్రమాన్ని ప్రారంభించిందన్నారు. నిరుద్యోగుల కోసం రాజీవ్ యువశక్తి, ఇందిరమ్మ ఇళ్ల పథకాలు అమలు జరుగుతున్నాయని వివరించారు. దళారులను ఆశ్రయించి మోసపోవద్దన్నారు. అర్హత కలిగిన ప్రతి ఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అనంతరం గిరిజనులతో కలిసి ఏసీపీ, రాజకీయ నాయకులు, ప్రభుత్వ అధికారులు సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాంచందర్, తహసీల్దార్ ఇమ్రాన్‌ఖాన్, ఎంపీడీవో శ్రీనివాస్, సీఐ కుమారస్వామి, ఎస్సై కిరణ్‌కుమార్, డెప్యూటీ తహసీల్దార్ ప్రసాద్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఎండీ ఈసా, మాజీ ఎంపీపీ శంకర్, రెవెన్యూ ఇన్‌స్పెక్టర్ ఎజాజుద్దీన్, కాంగ్రెస్ శ్రేణులు పాల్గొన్నారు.

జన్నారం: మండలంలోని దేవునిగూడలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో తహసీల్దార్ రాజమనోహర్‌రెడ్డి, ఎంపీడీవో ఉమర్ షరీఫ్ పాల్గొన్నారు. లబ్ధిదారులు మడావి బాదిరావు, లింగారెడ్డిలతో కలిసి సహపంక్తి భోజనం చేశారు. కార్యక్రమంలో ఆర్ఐ భానుచందర్, కార్యదర్శి సరిత తదితరులు పాల్గొన్నారు.

క్రైం కార్నర్..

గుర్తు తెలియని యాచకుడు మృతి

తాండూర్: తాండూర్ ఐబీ కేంద్రంలో అనారోగ్య సమస్యలతో ఓ వ్యక్తి మృతి చెందాడు. ఎస్సై కిరణ్ కుమార్ కథనం ప్రకారం.. జంపడు(46) అనే వ్యక్తి బుధవారం, శనివారం వారసంతల్లో, తాండూర్ ఐబీ సెంటర్‌లో కొంతకాలం నుంచి బిక్షాటన చేస్తూ జీవిస్తున్నాడు. గురువారం అనారోగ్య సమస్యలతో చనిపోయినట్లు తెలిపారు. మృతదేహాన్ని బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీలో భద్రపరిచినట్లు తెలిపారు. మృతుడి కుటుంబ సభ్యులు, బంధువుల సమాచారం తెలిసిన వ్యక్తులు సమాచారం ఇవ్వాలని ఆయన కోరారు. ఇతర వివరాల కోసం 87126 56575 నంబర్‌కు ఫోన్ చేయాలని తెలిపారు.

గుండెపోటుతో ఆర్టీసీ కండక్టర్ మృతి

జన్నారం: మండలంలోని మొర్రిగూడకు చెందిన ఉట్నూర్ ఆర్టీసీ డిపోలో కండక్టర్‌గా పనిచేస్తున్న భుక్య రమేశ్(44) గురువారం గుండెపోటుతో మృతి చెందారు. కుటుంబసభ్యుల కథనం ప్రకారం.. రమేశ్‌కు ఛాతిలో నొప్పి వస్తుందని తెలపడంతో ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకెళ్లాం. వైద్యులు నిర్ధారించి అప్పటికే మృతి చెందినట్లు తెలిపార ని చెప్పారు.రమేశ్‌కు భార్య, కుమారుడు, కుమార్తే ఉన్నారు.

కాంట్రాక్ట్ కార్మికుడు...

నస్పూర్: పట్టణ పరిధిలోని శ్రీరాంపూర్ ఏరియా ఎస్ఆర్‌పీ-3 గని కార్యాలయంలో కాంట్రాక్ట్ వాహనం నడిపించే పోలోజు కోటేశ్వర్‌రావు(55) అకస్మాత్తుగా గుండెపోటు రావడంతో వాహనంలోని డ్రైవర్ సీట్లోనే మృతి చెందాడు. మృతుడి బంధువుల కథనం ప్రకారం.. కోటేశ్వర్‌రావు కొద్ది రోజులుగా సింగరేణిలో కాంట్రాక్ట్ డ్రైవర్‌గా విధులు నిర్వహిస్తున్నాడు. గురువారం వాహనాన్ని తీసుకొని సీసీసీ కార్నర్ సమీపంలోని ఓ పెట్రోల్ బంక్‌లో డీజిల్ పోసుకొని తిరిగి మైన్ మీదికి వెళ్తున్న క్రమంలో తెలంగాణ తల్లి విగ్రహం సమీపంలో గుండెపోటు వచ్చింది. స్థానికులు గమనించి మంచిర్యాల ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించగా అప్పటికే మృతి చెందినట్లు వైద్యులు ధృవీకరించారు. మృతుడికి భార్య ఇద్దరు కూతుర్లు ఉన్నారు.

పిచ్చికుక్క దాడిలో నలుగురికి గాయాలు

బెల్లంపల్లిరూరల్: మండలంలోని బట్వాన్‌పల్లిలో పిచ్చి కుక్క నలుగురిపై దాడి చేసింది. గురువారం రాత్రి ఆరుబయట ఉన్న సంకూరి లక్ష్మీ, ఆమె కుమారుడు ప్రశాంత్‌పై ఒక్కసారిగా దాడి చేసి గాయపర్చింది. అక్కడి నుంచి వెళ్లి అదే గ్రామానికి చెందిన సబ్బని ముకేష్, నాలుగేళ్ల పాపపై కూడా దాడి చేసింది. యువకులు పిచ్చికుక్కను వెంబడించి హతమార్చారు. గాయపడిన వారిని 108లో బెల్లంపల్లి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.

గంజాయి విక్రేత అరెస్ట్

మంచిర్యాలక్రైం: గంజాయి విక్రయించే వ్యక్తిని అరెస్ట్ చేసినట్లు ఎస్సై ప్రవీణ్‌కుమార్ తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. జిల్లా కేంద్రంలోని చున్నంబట్టి వాడకు చెందిన కామెరా అమిన్ వంద ఫీట్ల రోడ్డులో గురువారం గంజాయి విక్రయిస్తున్నట్లు సమాచారం అందింది. అక్కడికి వెళ్లి తనిఖీ చేయగా అమిన్ వద్ద 178గ్రాముల ఎండు గంజాయి లభించింది. అమిన్‌పై కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఎస్సై తెలిపారు.

ధాన్యం కొనుగోళ్లు పకడ్బందీగా చేపట్టాలి



మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్

బెల్లంపల్లిరూరల్: యాసంగి పంట వరిధాన్యం కొనుగోళ్లను పకడ్బందీగా చేపట్టి రైతులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా చర్యలు తీసుకోవాలని జిల్లా అదనపు కలెక్టర్ మోతీలాల్, డీఆర్‌డీవో కిషన్ అన్నారు. బెల్లంపల్లి మండలం కన్నాల రైతువేదికలో యాసంగి వరిధాన్యం కొనుగోలుపై ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం, ఐకేపీ, డీఆర్‌డీవో సిబ్బందికి గురువారం అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. యాసంగి పంటలు కోత దశకు వస్తున్న క్రమంలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు ఇబ్బందులు కలగకుండా అన్ని రకాల సౌకర్యాలు కల్పించాలని సూచించారు. రైతులు వరిధాన్యంలో తేమ శాతం అధికంగా లేకుండా చూసుకొని మద్దతు ధర పొందాలని తెలిపారు. దళారులను నమ్మి మోసపోవద్దన్నారు. పలు అంశాల పై రైతులకు అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో డీసీఎస్‌వో బ్రహ్మారావు, డీఎంసీఎస్ శ్రీకళ, బెల్లంపల్లి ఏడీఏ రాజానరేందర్, తహసీల్దార్ జ్యోత్స్న, ఆయా శాఖల అధికారులు సందీప్ కుమార్, ప్రసాద్ రావు, ప్రేమ్‌కుమార్ , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

చదువుకు వయస్సు అడ్డు కాదు



ఇన్‌స్ట్రక్టర్లు, అభ్యాసకులతో డీఈవో యాదయ్య

కాసిపేట: చదువుకు వయస్సు అడ్డుకాదని, ప్రతీ ఒక్కరు చదువుకోవాలని డీఈవో యాదయ్య తెలిపారు. బుధవారం రాత్రి మండలంలోని సోమగూడెం, లంబాడితండా, కాసిపేట గ్రామాల్లో అక్షరాస్యత, కుట్టుశిక్షణ కేంద్రాలను జిల్లా వయోజన విద్యాధికారి, మండల ప్రత్యేకాధికారి పురుషోత్తం నాయక్‌తో కలిసి సందర్శించారు. వాలంటీర్లను వయోజనుల అభ్యాస ప్రగతిపై అడిగి తెలుసుకున్నారు. అభ్యాసకులతో చదివించి, రాయించి వారి అభ్యాసక స్థాయిలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి చౌదరి, సత్యనారాయణ, డీఆర్‌పీలు బండ శాంకరీ, జనార్దన్, సుమన్ పాల్గొన్నారు.

ఘనంగా పోషణ పక్షోత్సవాలు



రాపల్లిలో చిన్నారులకు అక్షరాభ్యాసం చేయిస్తూ..

దండేపల్లి/మంచిర్యాలటౌన్/మంచిర్యాలరూరల్ (హాజీపూర్): హాజీపూర్ మండలం రాపల్లి గ్రామంలోని అంగన్‌వాడీ-2 కేంద్రంలో గురువారం పోషణ పక్షోత్సవ కార్యక్రమాలను ఘ నంగా నిర్వహించారు. జిల్లా సంక్షేమాధికారి ఎన్. రాజేశ్వరి సమక్షంలో చిన్నారులకు అక్షరాభ్యాసం, గర్భిణులకు శ్రీమంతం జరిపించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ విజయలక్ష్మి, హాజీపూర్ మండల ఐసీడీఎస్ సూపర్‌వైజర్ సంధ్యారాణి పాల్గొన్నారు. జిల్లా కేంద్రంలోని రాజీవ్‌నగర్ అంగన్‌వాడీ కేంద్రంలో, దండేపల్లి మండలం మామిడిపల్లి అంగన్‌వాడీ కేంద్రంలో పోషణ పక్షోత్సవాలు నిర్వహించారు.

రాజ్యాంగాన్ని కాపాడుకుందామని ప్రతిజ్ఞ



జిల్లా కేంద్రంలో ప్రతిజ్ఞ చేస్తున్న కాంగ్రెస్ నాయకులు

మంచిర్యాలటౌన్: కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం రాజ్యాంగాన్ని మార్చేందుకు ప్రయత్నిస్తుందని, ఏఐసీసీ పిలుపు మేరకు రాజ్యాంగాన్ని కాపాడుకునేందుకు ప్రతి ఒక్కరూ నడుం బిగించాలంటూ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో గురువారం జిల్లా కేంద్రంలో ప్రతిజ్ఞ చేశారు. మంచిర్యాల ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేమ్‌సాగర్‌రావు, డీసీసీ అధ్యక్షురాలు కొక్కిరాల సురేఖ ఆదేశాల మేరకు మంచిర్యాల కార్పొరేషన్ పరిధిలోని 13, 14, 15, 16, 17వార్డుల్లో జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ పాదయాత్రను నిర్వహించిన అనంతరం దేశాన్ని, రాజ్యాంగాన్ని కాపాడుకుందామంటూ ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు తూముల నరేశ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు పూదరి తిరుపతి, మాజీ చైర్‌పర్సన్ మామిడిశెట్టి వసుంధర, మామిడిశెట్టి రమేశ్, మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్లు నల్ల మహేశ్, నల్ల శంకర్, మాజీ కౌన్సిలర్లు పూదరి సునీత, పూదరి ప్రభాకర్, పోరెడ్డి రాజు, గాండ్ల సత్తమ్మ పాల్గొన్నారు.

దండేపల్లి: మండలంలోని గూడెం, కన్నెపల్లి, నంబాల గ్రామాల్లో గురువారం కాంగ్రెస్ పార్టీ నాయకులు జై బాపు, జై భీమ్, జై సంవిధాన్ కార్యక్రమాలు నిర్వహించారు. ఇన్‌చార్జి బానేష్, ఆర్‌జీపీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు త్రిమూర్తి, పార్టీ మండల అధ్యక్షుడు వెంకటేశ్వర్లు, నాయకులు శ్రీనివాస్, నారాయణ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులు త్వరగా పూర్తి చేయాలి

బెల్లంపల్లిరూరల్: మండల పరిధిలోని గ్రామాల్లో చేపట్టిన అభివృద్ధి పనులు త్వరితగతిన పూర్తి చేయాలని మండల ప్రత్యేక అధికారి, బెల్లంపల్లి ఆర్డీవో పి.హరికృష్ణ అన్నారు. మండల ప్రజాపరిషత్ కార్యాలయంలో గురువారం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశానికి ఆయన హాజరయ్యారు. మండల పరిధిలోని ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులు, మరుగుదొడ్ల నిర్మాణం, కిచెన్ షెడ్ , ప్రహరీల నిర్మాణాలు వెంటనే పూర్తి చేసి పాఠశాల ఆవరణలో మొరం మట్టి వేసి చదును పనులు చేపట్టాలని సూచించారు. తాగునీటి ఎద్దడి లేకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని గ్రామ పంచాయతీ అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంపీడీవో ఆర్.మహేందర్, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఈ.ఈ ప్రవీణ్, ఏ.ఈ రక్షిత, ప్రభుత్వ పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

బెల్లంపల్లి: బెల్లంపల్లిలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని సీపీఐ రాష్ట్ర సమితి సభ్యురాలు బి.పూర్ణిమ, సీనియర్ నాయకుడు చిప్పనర్సయ్య, పట్టణ కార్యదర్శి ఆడేపు రాజమౌళి డిమాండ్ చేశారు. ఆర్డీవో కార్యాలయం ఎదుట గురువారం నిరసన తెలిపి ఆర్డీవో హరికృష్ణకు వినతిపత్రం అందజేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి మండల సీపీఐ కార్యదర్శి బి.లక్ష్మీనారాయణ, రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల రాజేశం, నాయకులు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

నేడు పట్టాల పంపిణీ

కాసిపేట: మండలంలోని ఓపెన్‌కాస్టు ముంపు గ్రామం దుబ్బగూడెం గ్రామస్తులకు శుక్రవారం పునరావాస కాలనీలో పట్టాలు పంపిణీ చేయనున్నారు. ఇటీవల గ్రామాన్ని, పునరావాస(ఆర్అండ్ఆర్) కాలనీని అధికారులతో కలిసి సందర్శించిన జీఎం దేవేందర్, ఆర్డీవో హరికృష్ణ గ్రామస్తుల అసంతృప్తి మేరకు త్వరలో పంపిణీ చేస్తామని ప్రకటించి ఏర్పాట్లు చేస్తున్నారు. రెండ్రోజుల క్రితం విద్యుత్ స్తంభాలు, లైన్‌లు వేసే ప్రక్రియ పూర్తి చేశారు. నిర్వాసితులు 299మందికి ప్లాట్లు పంపిణీ చేయనున్నారు. వీలైనంత త్వరగా ఆర్అండ్ఆర్ ప్యాకేజీ డబ్బులు సైతం అందించనున్నట్లు తెలిపారు.

బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో రైతులతో సమావేశం

మందమర్రిరూరల్: మండలంలోని వెంకటాపూర్‌లోని ఓ బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో గురువారం మండల వ్యవసాయ అధికారులు రైతుల సమావేశం ఏర్పాటు చేయడంపై కాంగ్రెస్ నాయకులు కొట్టె సంపత్ మండిపడ్డారు. గ్రామ రైతులకు సంబంధించి ఎలాంటి సమావేశం నిర్వహించాలన్నా గ్రామ పంచాయతీ కార్యాలయంలో నిర్వహిస్తే బాగుండేదన్నారు. బీఆర్ఎస్ నాయకుడి ఇంట్లో సమావేశం నిర్వహించడం వల్ల, కొంతమంది రైతులు అక్కడి సమావేశానికి వెళ్లలేకపోయారని తెలిపారు. ఈ విషయాన్ని స్థానిక ఎమ్మెల్యే, కలెక్టర్ దృష్టికి తీసుకెళ్తానని సంపత్ అన్నారు.

పరామర్శ

మంచిర్యాలరూరల్ (హాజీపూర్): హాజీపూర్ మండలంలో నవవధువు శృతి వరకట్నపు వేధింపులకు బలికాగా శృతి కుటుంబ సభ్యులను గురువారం శ్రామిక మహిళా సంఘం సభ్యులు పరామర్శించారు. ఆమె చావుకు కారణమైన వారిని చట్టపరంగా శిక్షించాలని శ్రామిక మహిళా సంఘం జిల్లా కన్వీనర్ రాజేశ్వరి డిమాండ్ చేశారు. ఐద్వా సంఘం నాయకులు సమ్మక్క, రమాదేవి పాల్గొన్నారు.

మేజర్ మీనాక్షికి సన్మానం

జైపూర్: మండలంలోని కుందారం గ్రామానికి చెందిన ఆకుదారి మీనాక్షి గ్రేస్ దేశ రక్షణలో ఆర్మీలో లెఫ్టినెంట్ కల్నల్‌గా ఉద్యోగంలో చేరి మేజర్‌గా పదోన్నతి పొంది స్వగ్రామానికి రాగా నేతకానీ మహార్ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో గురువారం ఆమెను ఘనంగా సన్మానించారు. కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు దుర్గం రాజేష్, జిల్లా అధ్యక్షుడు సునార్కర్ రాంబాబు, రాష్ట్ర యూత్ అధ్యక్షుడు అనపర్తి యువరాజ్, జిల్లా అధికార ప్రతినిధి కొండగొర్ల శ్రీనివాస్, కార్యదర్శి దుర్గం లింగన్న, నాయకులు జుమ్మిడి లక్ష్మి, జాడి లక్ష్మి పాల్గొన్నారు.

హైకోర్టు జడ్జిని కలిసిన బార్ అసోసియేషన్

మంచిర్యాలక్రైం: హైకోర్టు జడ్జి ఎన్‌వీ శ్రావణ్‌కుమార్‌ను గురువారం జిల్లా బార్ అసోసియేషన్ నూతన కార్యవర్గ సభ్యులు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి, శాలువాతో సన్మానించారు. ఇటీవల జిల్లా బార్ అసోసియేషన్ నూతనంగా ఎన్నికైన కార్యవర్గ సభ్యులను జిల్లా అధ్యక్షుడు బండవరం జగన్ జడ్జికి పరిచయం చేశారు. అనంతరం జిల్లా కేంద్రంలో కోర్టు సొంత భవనం లేక ఎదుర్కొంటున్న సమస్యలు, మౌలిక వసతులపై వివరించినట్లు తెలిపారు. కోర్టుకు నూతన భవన నిర్మాణం కోసం విన్నవించగా, జడ్జి సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు.

నీటికుంటల కోసం స్థల పరిశీలన



స్థలాన్ని పరిశీలిస్తున్న జీఎం శ్రీనివాస్

శ్రీరాంపూర్: సింగరేణి ఆధ్వర్యంలో చేపట్టే నీటి కుంటల నిర్మాణం కోసం అనువైన స్థలాలను కంపెనీ అధికారులు పరిశీలించారు. శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్, ఇతర అధికారులతో కలిసి గురువారం శ్రీరాంపూర్ ఏరియాలోని సింగరేణి ఖాళీ స్థలాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సంస్థ సీఎండీ యన్ బలరాంనాయక్ ఆదేశాల మేరకు 'సింగరేణి నీటి బిందువు-జలసింధు' అనే విశిష్ట కార్యక్రమాన్ని చేపడుతున్నట్లు తెలిపారు. ఇందులో భాగంగా కంపెనీ వ్యాప్తంగా 50నీటి కుంటల నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నట్లు తెలిపారు. శ్రీరాంపూర్ ఏరియాలో నీటి కుంటలు ఏర్పాటు చేయడానికి స్థలాల పరిశీలన జరుగుతుందని, త్వరలోనే నీటి కుంటల నిర్మాణం కూడా మొదలవుతుందన్నారు. కార్యక్రమంలో డీజీఎం(సివిల్) ఆనంద్ కుమార్, ఎస్టేట్స్ అధికారి వరలక్ష్మి, సెక్యూరిటీ అధికారి జక్కారెడ్డి, ఎన్విరాన్మెంట్ అధికారి హనుమాన్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

ఉచిత శిక్షణ సద్వినియోగం చేసుకోవాలి

శ్రీరాంపూర్: సింగరేణి ఆధ్వర్యంలో అందిస్తున్న ఉచిత పాలిసెట్ శిక్షణ తరగతులను సద్వినియోగం చేసుకోవాలని శ్రీరాంపూర్ జీఎం శ్రీనివాస్ తెలిపారు. సీసీసీలోని సింగరేణి ఉన్నత పాఠశాలలో గురువారం పాలిసెట్ శిక్షణ తరగతులను ప్రారంభించారు. కార్యక్రమంలో సింగరేణి పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ శ్రీనివాస రావు, కరస్పాండెంట్ రాజేశ్వర్, ప్రధానోపాధ్యాయులు సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

బొగ్గుబాయి వార్తలు

ఎస్‌డీఎల్ సీట్లు మార్చాలి

శ్రీరాంపూర్: సింగరేణిలో భూగర్భగనుల్లో బొగ్గు ఉత్పత్తికి వినియోగించే ఎస్‌డీఎల్ యంత్రాల సీట్లను వెంటనే మార్చాలని గుర్తింపు సంఘం ఏఐటీయూసీ నాయకులు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. ఆ యూనియన్ కేంద్ర డిప్యూటీ ప్రధాన కార్యదర్శి కందికట్ల వీరభద్రయ్య, బ్రాంచ్ కార్యదర్శి షేక్ బాజీసైదాలు గురువారం ఏరియాలోని ఆర్కే 7 గనిని సందర్శించి కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. సీట్లు సరిగా లేకపోవడం వల్ల ఆపరేటర్ల నడుములు దెబ్బతింటున్నాయన్నారు. వెంటనే చెడిపోయిన సీట్లను మార్చాలన్నారు. కార్యక్రమంలో ఆ యూనియన్ బ్రాంచ్ ఉపాధ్యక్షుడు కొట్టే కిషన్ రావు, జీఎం కమిటీ చర్చల ప్రతినిధి ప్రసాద్ రెడ్డి, పిట్ కార్యదర్శి మారుపెల్లి సారయ్య, నాయకులు ఆకుల లక్ష్మణ్, అఫ్రోజ్ ఖాన్, చంద్రశేఖర్, సామిని సదానందం జాడి రాజకుమార్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.